**ఓం శ్రీ సాయిరాం**

**సాధారణ నియమాలు, ASM క్రమశిక్షణ 9 Code of Conduct (ప్రవర్తన)**

ఉన్నత విలువలతో కూడిన శ్రీ సత్యసాయి సంస్థ ఈ రోజు సర్వమానవాళికి ఒక ఆదర్శం. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు స్వయంగా మార్గదర్శకత్వం వహించి మొట్టమొదటి సేవాదళం వారిని వారే నిర్ణయించి భజన మండలి పేరుతో స్థాపించిన శ్రీ సత్యసాయి సేవాసంస్థ ఈ రోజు దేశవిదేశాలలో ఎంతో విస్తృతంగా సేవలు సల్పుచున్నది. మరి అంతటి గొప్ప ఆధ్యాత్మిక సంస్థలో పని చేయు కార్యకర్తలు ఎంతటి పుణ్యవంతులో చెప్పనలవి కాదు. భగవాన్ బాబావారు వారి ప్రబోధలలో సంస్థ గురించి ఎన్నో విషయాలు తరచూ ప్రస్తావించి తన కార్యకర్తలు ఏ విధంగా ఉండాలి, ఎలా నడుచుకోవాలి అనే విషయాలు మనకు సెలవిచ్చారు.

**వ్యక్తిగత ప్రవర్తన –** సేవాదళ సభ్యులు ఇంకా ముఖ్యంగా శిక్షణ పొందిన, పొందుతున్న A.S.M సభ్యులు ఎంతో ఆదర్శమైన పౌరులుగా సమాజంలో వ్యవహరించాలి. A.S.M (Active Sevadal Member) ను చూడగానే ఇతను తప్పక శ్రీ సత్యసాయి బాబావారి భక్తుడు / కార్యకర్త అయివుంటాడు అనే భావన వారి మనస్సులో రావాలి. మన ప్రవర్తన ఎంతో వినయంతో, విధేయతతో కూడిన సంపూర్ణమైన దివ్యత్వమును మనలో సమాజంచూడాలి (Your behaviour is your introduction...... Baba.)

**బాహ్యంగా ప్రతి A.S.M పాటించవలసిన కనీస ప్రవర్తన** (Personal discipline)

a) తెల్లదుస్తులు దరించటం
b) క్లీన్ షేవ్ (మీసాలు, గడ్డాలు తీసివేయుట)
c) మృదుమధురమైన బాష
d) చల్లనిచూపు
e) బొజ్జలేకుండా (Flat Belly) ఉండుట

**అంతర్గత ప్రవర్తన (వ్యక్తిగత సాధన)** (Spiritual discipline)

a) ఉదయం 5 గం॥ లేవడం
b) 21 సార్లు ఓంకారము, సుప్రభాతం చేయటం (మనస్సులో ప్రశాంతి నిలయ దర్శనం)
c) స్నానం చేయునప్పుడు సాయిగాయిత్రి పఠించటం.
d) పూజా సమయంలో స్వామి దర్శనం మనస్సులో చేసికొనడం.
e) 3నుంచి 9 పాటలతో నిత్యం ఇంట్లో భజన, హారతి, ఆహారంతీసుకునేముందు బ్రహ్మార్పణం చదవటం.

**అంతర్గత ప్రవర్తన, సమాజసేవ** (Community discipline)

a) వారంలో కనీసం ఒక రోజు సేవాసమితి భజనకు వెళ్ళటం
b)సేవాసమితి కార్యక్రమాలలో చురుకుగా పాత్రవహించడం.
c) సంవత్సరం లో కనీసం ఒక్క సారయినా ప్రశాంతి సేవలకు వెళ్ళడం
d) తనువు – మనస్సు –ధనం –శక్తి వంచనలేకుండా సేవాసమితికి అంకితమవ్వడం.
e) న్యాయంగా సంపాదించిన ధనం నుంచి కనీసం 2 నుండి 10 శాతం వరకు కార్యక్రమాలకు వినియోగించడం.
f) సేవాసమితి / జిల్లాకార్యకర్తల సూచనల కనుగుణంగా పనిచేయడం.
g) కుటుంబ సభ్యులను సేవాసమితి కార్యక్రమాలలో చురుగ్గాపాల్గొనేటట్లు ప్రోత్సహించడం.
h )A.S.M ముఖ్యంగా 9 Code of Conduct (9వ సూత్ర నియమావళిని) ను పూర్తిగా పాటించటం.

**ఇక్కడ ఉపన్యాసకుడు నవసూత్ర నియమావళి గురించి 15 నిముషాలు వివరించాలి.**